క్లుప్తంగా

పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం

పామూరు: పౌష్టికాహారం తీసుకోవడంద్వారా మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్.పార్వతి అన్నారు. మండలంలోని మోట్రావులపాడు గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ యం.ఆదిలక్ష్మమ్మ, ఎంఎస్‌కే యం.సరోజిని, సుబ్బలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: గర్భిణులు పోషకాహారం తీసుకోవడం వలన పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ శర్మిస్తా పేర్కొన్నారు. చుండి గ్రామంలో శుక్రవారం ఈ అవగాహన నిర్వహించారు. సూపర్‌వైజర్ సునీత అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సాగు భూములు పంపిణీ చేయాలి

పామూరు: అసైన్‌మెంట్ కమిటీలను పునరుద్ధరించి భూములు లేని నిరుపేదలకు సాగుభూములు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మౌలాలి అన్నారు. స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌లో శుక్రవారం పామూరు మండల సమితీ సమావేశం ప్రసాద్ అధ్యక్షతన మాట్లాడారు. పోతల ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, సూరిబాబు, పాలపర్తి మస్తాన్‌రావు, మోహన్‌రావు పలువురు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కనిగిరి రూరల్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షుడు జి. బాలిరెడ్డి, కోటయ్య, చియాద్రి అశోక్, మస్తాన్, ఐజాక్, పవన్, సుబ్రహ్మణ్యం, రహిమాన్, ముజమిల్, సామ్యేలు, కిరణ్, నాసర్, సాల్మన్, రాజు పాల్గొన్నారు.

కేవీ రత్నం మృతికి సంతాపం

లింగసముద్రం: మండల టైలర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కేవీ రత్నం గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ నాయకులు షేక్ నాగూర్, రఫి, కందుకూరు టైలర్స్ సొసైటీ సంఘం రాష్ట్ర కన్వీనర్ పోగుల మల్లికార్జున, జిల్లా నాయకులు షేక్ సుల్తాన్ బాష తదితరులు శుక్రవారం కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. భక్తవత్సలం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

గుడ్లూరు: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సెబ్ అధికారులు శుక్రవారం తెల్లవారు జామున గుడ్లూరు–పూరేటిపల్లి రహదారిలో స్వాధీనం చేసుకున్నారు. బసిరెడ్డిపాలెం వద్ద ఉన్న ఉప్పుటేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న కందుకూరు సెబ్ సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాలు మేరకు సగుడ్లూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

కందుకూరు: మున్సిపాలిటీ పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్షా మొదటి విడత కార్యక్రమంలో కోటారెడ్డినగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్‌లో శనివారం నుంచి ప్రారంభిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం కింద సిఫార్సు చేస్తామన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ


సైకిళ్లు పంపిణీ చేస్తున్న రాజు

జరుగుమల్లి (టంగుటూరు): మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు ఆలకూరపాడు పాఠశాలకు కాలినడకన వెళుతున్నారు. దీంతో వైఎస్సార్ సీపీ నేత, శారీ మందిర్ వెంకటేశ్వర్లు, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏవీఎస్ రాజు దృష్టి కి తీసుకెళ్లడంతో ఆయన శుక్రవారం వారికి సైకిళ్లు అందించారు. సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు, ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, ఉప్పలపాటి నాగరాజు, సుబ్బరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు


వైద్య సేవలు వివరిస్తున్న డాక్టర్ రేష్మి

జరుగుమల్లి: గ్రామీణ నిరు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఆయుష్మాన్ భవ లక్ష్యమని కామేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జి.రేష్మి అన్నారు. రెడ్డిపాలెంలో శుక్రవారం ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అవసరమైన వారిక శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. శిరీష, రమాదేవి, నవనీత పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనం


పామూరులో వినాయక నిమజ్జనోత్సవంలో భక్తులు, యువత


జరుగుమల్లి: నిమజ్జన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు

కందుకూరు, కనిగిరి నియోజకవర్గాల్లో శుక్రవారం నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. వినాయక ప్రతిమల వెంట భక్తులు, యువకులు ఉత్సాహంగా తరలివెళ్లారు. గ్రామాల్లో వీనుల విందైన భక్తి గీతాలు మారు మోగుతున్నాయి.

వినాయక చవితి ప్రత్యేక వేడుకల్లో వరికూటి

సింగరాయకొండ: మండలంలోని కలికవాయలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శుక్రవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విగ్రహ కమిటీ సభ్యులు వరికూటిని ఘనంగా సత్కరించారు. తరువాత అన్నదాన కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. చామల వేణుగోపాలరెడ్డి, గౌరవరపు నాగేశ్వరరెడ్డి, పిట్టా బ్రహ్మయ్య, షేక్ సుల్తాన్, మిడసల అశోక్ పాల్గొన్నారు.


సింగరాయకొండ: కలికవాయలో వరికూటిని సత్కరించిన దృశ్యం


వెలిగండ్ల: రామగోపాలపురంలో విగ్రహాన్ని తీసుకెళ్తున్న భక్తులు


కనిగిరి: చిన్నారులకు బహుమతులు అందిస్తున్న వైస్ ఎంపీపీ లిక్కిరెడ్డి తిరుపతిరెడ్డి


ఉలవపాడు: నిమజ్జనానికి తీసుకువెళుతున్న భక్తులు


సీఎస్‌పురంలో నిమజ్జనోత్సవం


సముద్రస్నానాలు చేస్తున్న భక్తులు..

నల్లమలలో భారీ వర్షం

గిద్దలూరు రూరల్: మండలంలోని దిగువమెట్ట నల్లమల అటవీ ప్రాంతంలో గురువారం అర్ధరాత్రి భారీ వర్షం కారణంగా నల్లమల అటవీ ప్రాంతంలోని సగిలేరు వాగులోకి వర్షపు నీరు వచ్చి చేరింది. కేఎస్ పల్లె గ్రామ సమీపంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలో సగిలేరు వాగు పారింది. వర్షపు నీరు చూసేందుకు సమీపంలోని గ్రామస్తులు పెద్ద ఎత్తున వాగు వద్దకు చేరుకుని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. వాగు వద్దకు ఎస్‌ఐ మహేష్ తన సిబ్బందితో సహా చేరుకుని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వాగు ప్రవాహం వైపు ప్రజలను వెళ్లనివ్వకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

భవిష్యత్‌పై అవగాహన అవసరం


మాట్లాడుతున్న డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వరరావు

కనిగిరి రూరల్: భవిష్యత్ ప్రణాళిక, మార్గదర్శినిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ ఈఓ ఏ. చంద్రమౌళీశ్వరరావు అన్నారు. స్థానిక బ్రహ్మణ కల్యాణ మండపంలో శుక్రవారం కెరీర్ గైడెన్స్‌పై ఎంఈఓలకు, హెచ్‌ఎంలకు, గైడ్స్ టీచర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ 9,10,11,12 తరగతుల విద్యార్థులకు ప్రతి 50 మందికి ఒక గైడ్ టీచర్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మన బడి, మన బాధ్యత కార్యక్రమం గురించి వివరించారు. రిసోర్స్ పర్సన్స్ డి. రవీంద్ర, డైట్ టీచర్, గైడ్ కోర్ టీం మెంబర్ ఎస్‌కే షహనాజ్, పర్యవేక్షకులు రాంభూపాల్‌రెడ్డి, ఎంఈఓల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈఓలు యు. నారాయణరెడ్డి, జి. సంజీవి, రాచగుండ్ల శ్రీనివాసులు, రాజాల కొండారెడ్డి, బి. నరసింహారావు, టి. హరిబాబు, ఎస్. శివరామకృష్ణా పాల్గొన్నారు.

ప్రతి రైతు ఈ–క్రాప్ చేయించుకోవాలి

కురిచేడు: ప్రతిరైతు తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవడం వలన పంటనష్టం జరిగినప్పుడు పరిహారం అందుతుందని ఉద్యానవన శాఖాధికారి డి.సంధ్య తెలిపారు. మండలంలోని ఆవులమంద, కల్లూరు, దేకనకొండ గ్రామాల్లో మిరప, బత్తాయి తోటల్లో ఈ క్రాప్ నమోదును శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యానవన పంటలకు కచ్చితంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి యాజమాన్యం చేపట్టాలన్నారు. ప్రస్తుతం మిరప తోటల్లో ఆకుముడత కనబడుతోందని, గుళికలు ఎకరానికి ఎనిమిది కిలోలు దుక్కిలో నాటిన 15 రోజులకు, 30వ రోజు వేసుకోవాలని సూచించారు. పిప్రోనిల్ 2 మి.లీ మందుకు ఒక లీటరు నీటిని కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ పసుపు, నీలం రంగు అట్టలను పొలాల్లో పెట్టాలని కోరారు. ప్రభుత్వం అందించే పథకాలకు రైతు భరోసా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ నమోదు తప్పనిసరి

కొనకనమిట్ల: పంటలు సాగు చేసిన రైతులు ఈ క్రాప్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలని ఏఓ ప్రసన్న రంగలక్ష్మి సూచించారు. శుక్రవారం వాగుమడుగు గ్రామంలో పంట నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. రైతులు సాగు చేసిన పంటకు జియో కోఆర్డినేట్ల వివరాలతో ఫొటోలు తీసుకుని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు తాము సాగు చేసిన పంట వివరాలను ఈ నెల 30వ తేదీలోపు రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 18667 ఎకరాలు కాగా 3,040 ఎకరాల్లో మాత్రమే పంటలు సాగుచేశారన్నారు. ఆర్బీకేల్లో ప్రస్తుతం 12 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఈ–క్రాప్ బుకింగ్‌ను వినియోగించుకోండి

దొనకొండ: ఈ క్రాప్ బుకింగ్ చివరి తేదీ ఈ నెల 30 అని మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం ఒబ్బాపురం, యర్రబాలెం గ్రామాల్లో చేపట్టిన పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. దొనకొండ మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా, ఇప్పటి వరకు 9 వేల ఎకరాల్లో పంట నమోదు పూర్తయిందన్నారు. మిగిలిన రైతులు ఆర్‌బీకే సిబ్బందితో ఈ నెల 30లోపు ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలన్నారు. వరి, మిరప నాట్లు వేస్తున్నారని, దానికి సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ త్వరగా పూర్తి చేయాలని ఆర్‌బీకే సిబ్బందికి ఏఓ సూచించారు. ఆయన వెంట రవితేజ, విన్నీబాబు, రైతులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు


సూచనలిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు: (జరుగుమల్లి): బోర్డు సూచించిన పరిమితి మేరకే పొగాకు పండించాలని టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు అన్నారు. టంగుటూరు పొగాకు బోర్డు వేలం కేంద్రంలో పొగాకు రైతులకు, పొగాకు పంట ఉత్పత్తి నియంత్రణ, పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గత సంవత్సరం పొగాకు మార్కెట్ వివరాలను వివరించారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్, జె.తులసి, పోతుల నరసింహారావు, జి.సిద్ధిరాజు పాల్గొన్నారు.

ఉల్లాసంగా క్రీడలు


కనిగిరి: పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు

కనిగిరి రూరల్: మండలంలోని కంచర్లవారిపల్లిలో నియోజకవర్గ స్థాయి స్కూల్ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో సాగుతున్నాయి. శుక్రవారం క్రీడా పోటీలను హెచ్‌ఎం సి. విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. కో ఆర్డినేటర్, పీడీ కాశీ విశ్వనాథ రెడ్డి, పీడీలు, పీఈటీలు హజరత్‌రెడ్డి, బసవయ్య, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై సమీక్ష


మాట్లాడుతున్న ఎంపీడీఓ సుకుమార్

వెలిగండ్ల: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. ఈనెల 26 నుంచి 29 వరకు మేరి మాటి మేరా దేశ్‌లో భాగంగా అమృత్ కలశ్ యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గ్రామ పంచాయతీలో నిర్వహించాలన్నారు.మేళతాళాలతో కలశాన్ని ఊరేగిస్తూ ప్రతి ఇంటి నుంచి మట్టిని, బియ్యాన్ని టీం సభ్యుల ద్వారా సేకరించి, పంచ ప్రాన్ ప్రతిజ్ఞ చేయించాలన్నారు. కార్యదర్శులు షేక్ షకీల, పరమేశ్వరి, తిరుపతి, రాజశేఖర్, పద్మ, సుధాకర్ పాల్గొన్నారు.

వీఓఏ అవినీతిపై విచారణకు డిమాండ్


వీఓఏ అవినీతిపై విచారణ చేయాలని కోరుతున్న ప్రియదర్శిని

సింగరాయకొండ: మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ టీపీ నగర్‌కు చెందిన వీఓఏ శివలీల అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని పట్టాభి గ్రామ సంఘం అధ్యక్షురాలు ప్రియదర్శిని వెలుగు అధికారులను డిమాండ్ చేశారు. టీపీ నగర్ లో శుక్రవారం రాత్రి డ్వాక్రా గ్రూపు లీడర్లతో సమావేశం అనంతరం ఆమె మాట్లాడారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి వీఓఏ మారాల్సి ఉన్నా శివలీల మాత్రం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 19 ఏళ్లుగా విధుల్లో ఉందన్నారు. గతంలో ఆమె గ్రూపు సభ్యుల నగదు రూ.8 లక్షలు స్వాహా చేసిందని, సభ్యులు నిలదీయడంతో ఆ డబ్బు జమ చేసిందని ఆరోపించారు. ఇటీవల కాలంలో ఆమె సీఐఎఫ్ రుణాలు, స్త్రీనిధి రుణాలకు సంబంధించి లబ్ధిదారుల నుంచి వాయిదా సొమ్ము వసూలు చేసి సంతకం లేని రశీదులు ఇచ్చిందని, కొందరికి అవి కూడా ఇవ్వలేదని, డబ్బు బ్యాంకులో జమ చేయలేదన్నారు. సీఐఎఫ్ రుణాలకు సబ్సిడీ రానప్పటికీ.. వస్తుందని చెప్పి శివలీల, వెలుగు అధికారులు డబ్బు వసూలు చేశారన్నారు. వీఓఏ అవినీతిపై సర్పంచ్ యన్నాబత్తిన సరోజ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. వెలుగు అధికారుల వ్యవహార శైలి చూస్తుంటే వీఓఏ చేస్తున్న అవినీతిలో భాగం ఉందన్న అనుమానాలు వస్తున్నాయన్నారు. వెంటనే విచారణ చేపట్టి ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రూపుల లీడర్లు డి.మహాలక్ష్మి, వి.లక్ష్మి, శ్రీలత, పి.పోలమ్మ, కె.అంజమ్మ, మరో 8 గ్రూపుల లీడర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు


కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు


గెలుపొందిన విద్యార్థులతో పీఈటీలు


పోటీలను ప్రారంభిస్తున్న ఏర్వ వెంకటేశ్వరరెడ్డి


ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

దర్శి: నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు దర్శి మోడల్ స్కూల్లో శుక్రవారం రెండోరోజు ఉత్సాహంగా జరిగాయి. క్రీడాకారులు పోటీపోటీగా తలపడ్డారు. ఎస్‌జీఎఫ్ కో ఆర్డినేటర్ సోము అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వాసుబాబు, సుబ్బారావు, కాలేషా క్రీడలను ప్రారంభించారు.

క్రీడల్లో పిల్లలను ప్రోత్సహించాలి

పెద్దారవీడు: పిల్లలను విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని వైఎస్సార్ సీపీ మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని ఏనుగులదిన్నెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలను శుక్రవారం విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు ఏర్వ వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఐదు మండలాలకు చెందిన విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, యోగ క్రీడలను హెచ్‌ఎం ఊటుకురి మధుసుదన్‌రావు పర్యవేక్షణలో పీఈటీలు నిర్వహించారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచి విద్య ఎంతో ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమని, అందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడల కోసం ఎంతో ఖర్చు పెడుతున్నారని తెలిపారు. విశ్రాంత హెచ్‌ఎం మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, క్రమశిక్షణతో రాణించాలని, ప్రస్తుతం సమాజంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, పీఈటీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: క్రీడల్లో విద్యార్థులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని మండల కోఆర్డినేటర్ జి.శోభన్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గ స్థాయి త్రోబాల్ క్రీడలను గురువారం ప్రారంభించి శుక్రవారం నాటికి ముగించారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతు విద్యార్థులకు క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని సైతం కలిగిస్తాయని చెప్పారు. అండర్–14, అండర్– 17 బాలికలు కోకో విన్నర్స్ బేస్తవారిపేట మండలం, అండర్–17 బాలికలు కబడ్డీ విన్నర్స్ అర్థవీడు, అండర్–17 టెన్నికాయిట్ గరల్స్ విన్నర్స్ బేస్తవారిపేట, అండర్ 17 గరల్స్‌త్రో బాల్ గిద్దలూరు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. పీఈటీలు ధనలక్ష్మి, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.